# పల్లెసృజన

# 58వ చిన్న శోధయాత్ర – జ్ఞాన యాత్ర

## 25-27 సెప్టెంబర్, 2026 తేదీలలో

# మదనపల్లె నుండి దిగువకోరివారి పల్లె వరకు

## అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్.

'పల్లెసృజన' ఒక స్వచ్ఛంద సంస్థ. దీని నిర్వాహకులు, వాలంటీర్లు అంతా స్వచ్ఛందంగా పనిచేస్తారు. గ్రామాల్లోవున్న సృజనాత్మకతను వెతికి, సమాజానికి తెలియపరచడం, సృజనాత్మకత గల వ్యక్తులను (ఇన్నోవేటర్స్‌ను) గౌరవించి వారిని ప్రపంచానికి పరిచయం చేయాలన్న ప్రధాన లక్ష్యంతో 2005లో 'పల్లెసృజన' స్థాపించబడింది. చదువుకోని గ్రామ ప్రజల్లో కూడా శాస్త్రవేత్తలు ఉన్నారని త్రికరణశుద్ధిగా 'పల్లెసృజన' నమ్ముతుంది. అలాంటి జ్ఞానవేత్తల జ్ఞానాన్ని గుర్తించి, గ్రంథీకరించి, ఆ జ్ఞానాన్ని సమాజానికి అందించటంతో పాటు ఆ జ్ఞానకర్తను సమాజం గుర్తించేలా చేయటం 'పల్లెసృజన' ప్రధాన కార్యక్రమం. జ్ఞానశోధనకై 'పల్లెసృజన' ఆధ్వర్యంలో సాగుతున్న యాత్రే 'చిన్నశోధయాత్ర'.

మరుగున పడుతున్న జ్ఞాన దేవాలయాలను (గ్రామాలను) దర్శిస్తూ జ్ఞానాన్వేషణ చేయడం, ప్రకృతితో సమన్వయంగా సహజీవనం చేస్తూ ప్రకృతినుంచి జ్ఞానాన్ని పొందే గ్రామీణులను కలవాలన్నదే 'శోధయాత్ర' ప్రధాన ఉద్దేశ్యం. ఇలాంటి శోధయాత్రలను 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' (ఎన్.ఐ.ఎఫ్.) సంవత్సరానికి రెండుసార్లు దేశంలోని అన్ని రాష్ట్రాలలో నిర్వహిస్తుంది. అందుకే ఇది చిన్న శోధయాత్ర.

తెలుగు రాష్ట్రాలలో 'చిన్నశోధయాత్ర'ను ఎన్ఐఎఫ్ స్ఫూర్తితో పల్లెసృజన నిర్వహిస్తున్నది. గత 16 సంవత్సరాలుగా 57చిన్నశోధయాత్రలు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని దాదాపు అన్ని జిల్లాల్లో జరిగాయి. మూడు రోజులపాటు జరిగే ఈ యాత్రలో పాల్గొనే యాత్రీకులు స్వచ్ఛందంగా ప్రకృతితో మమేకమై గ్రామీణ ప్రజలతో జ్ఞానాన్ని పంచుకుంటూ. నేర్చుకుంటూ యాత్ర సాగిస్తారు.

**మీ గ్రామానికి 58వ చిన్నశోధయాత్ర 25-27 సెప్టెంబర్, 2026 తేదీలలో వస్తుంది. అందరూ పాల్గొని ఈ జ్ఞానయాత్రను విజయవంతం చేయండి.**

**యాత్ర ఈ గ్రామాల మీదుగా సాగుతుందిలా....**

**25 సెప్టెంబర్, 2026 :** మదనపల్లె, రామిరెడ్డిగారి పల్లె, పొన్నేటిపాలెం, సవరంవారి పల్లె, దిగువ మిట్టమర్రి.

**26 సెప్టెంబర్,, 2026 :** ఎగువ మిట్టమర్రి, పులుసుగుంటల, మేకవాండ్లపల్లి, ఆరోగ్యపురం, దిగువపల్లి, తెట్టు.

**27 సెప్టెంబర్, 2026 :** మండవాండ్లపల్లె, రిషివ్యాలీ, దిగువకోరివారి పల్లె.

## వివరాలకు సంప్రదించండి


బ్రిగేడియర్ పి. గణేశం : 9866 001678
అంజిరెడ్డి : 99666 46276

**బ్రిగేడియర్ పోగుల గణేశం**
పల్లెసృజన స్వచ్ఛంద సేవా సంస్థ


**యాత్ర ముఖ్య ఉద్దేశ్యాలు :**

- ప్రజలలోని జ్ఞానాన్ని గుర్తించి వెలికి తీయటం.
- మారుమూల అడవుల్లో వున్న జీవవైవిధ్యాన్ని దానికి జోడించివున్న జ్ఞానాన్ని సంకలనం చేయటం.
- కొండల్లో, అడవుల్లో, మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజల జ్ఞానాన్ని శోధించి వెలికి తీయడం.
- ఆ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రయోగాత్మక రైతులు, స్త్రీలు, పిల్లలు, జ్ఞానవృద్ధులను, పశు వైద్యులను సత్కరించడం.
- మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు, ప్రకృతి సమన్వయంతో ఎలా జీవిస్తారో గమనించడం.
- ఒక గ్రామంలో సేకరించిన జ్ఞానాన్ని మరో గ్రామంలో పంచడం.
- గ్రామాల్లోని క్రియాశీల వ్యక్తులను ఏకం చేయడం.

**ఈ ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికి మీరు మాకు సహాయ పడాలనుకుంటున్నారా? అయితే....**

- పల్లెసృజన సంస్థలో వాలంటీర్‌గా చేరండి.
- రైతులకు మా యాత్ర గురించి వివరించండి.
- విద్యార్థులను జీవవైవిధ్య పోటీలకు ప్రోత్సహించండి.
- క్రియాశీల రైతులు, మహిళలు, పశువైద్యులను గుర్తించటానికి సహకరించండి.
- శోధయాత్రలో పాల్గొనండి
- పల్లెసృజన పత్రిక చందాదారులు కండి.

## గత శోధయాత్రలోని కొన్ని దృశ్యాలు










**చిరునామా : పల్లెసృజన, 77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.**
**ఫోన్ : 040-49253096**
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org